సమాచారం

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మేడ్చల్: మేడ్చల్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా శుక్రవారం పలు కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శశిధర్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ పట్టణంలోని కిందిబస్తీలోని మార్కెట్ ప్రాంతం, సంతోషిమాత గుడి రోడ్డు, చాకలిబస్తీ, కుమ్మరి బస్తీ, జ్యోతినగర్, బృందావన్ కాలనీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు.

డబీల్‌పూర్..

అత్వెల్లి సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల నరికివేత కారణంగా డబీల్‌పూర్ గ్రామంలో గురువారం విద్యుత్ సరఫరా ఉండదని రూరల్ ఏఈ పవన్‌చందు తెలిపారు. ఉదయం 10 నుండి సాయత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. అగ్రికల్చర్, ఇండస్ట్రియల్, డోమస్టిక్ అన్ని సర్వీసులకు సరఫరా ఉండదని ఏఈ చెప్పారు.

ప్రజా సమస్యలు గాలికొదిలేశారు


సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు

మేడ్చల్‌రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం, మేడ్చల్ ఎమ్మెల్యే ప్రజా సమస్యలు గాలికి వదిలి తమ ఆస్తులను పెంచుకోవడంలో బిజీగా మారారని బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి బాసురేగడి గ్రామంలో బీజేపీ ప్రజాగోస– బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్లు ప్రారంభించారు. వార్డు ప్రజలు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైన వారు కంటి అద్దాలను పొందాలని కోరారు. కౌన్సిలర్లు నర్సింహ్మాస్వామి యాదవ్, దేవ, సాయికుమార్ పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో..

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని కమిషనర్ రాములు, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్ ప్రారంభించారు. వార్డు ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవసరమైన వారు కంటి అద్దాలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

బ్రహ్మోత్సవ వైభవం

కీసరలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం


ప్రత్యేక పూజలో మంత్రి మల్లారెడ్డి, ఆలయచైర్మెన్ రమేషశర్మ


నంది వాహనసేవద్వారా కీసరగుట్ట నుండి కీసరకు చేరుకుంటున్న స్వామివారు

కీసర: కీసరగుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. టీటీడీ వేదపాఠశాల అవధాని పుల్లేటికుర్తి గణపతి శర్మ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి చామకూర మల్లారెడ్డి, ఆలయ చైర్మెన్ తటాకం రమేష్‌శర్మతో కలిసి మహామండపంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేసారు. యాగశాల ప్రవేశం చేసి వేదపండితులు జ్యోతి ప్రతిష్టాపన చేశారు. బేరీపూజ, ధ్వజారోహణ కార్యక్రమాలను కనుల పండువగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు మంత్రి మల్లారెడ్డికి మహాప్రసాదాన్ని అందజేసారు. మొదటిరోజు పూజా కార్యక్రమాల్లో కీసర సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్, జెడ్పీ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్, ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోచమ్మ అంగడి : మహాశివరాత్రి బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం కీసరలో పోచమ్మ అంగడి జరుగనున్నది. శివరాత్రి తొలిపూజకు హాజరయ్యే అమ్ముగూడ, యాప్రాల్ తదితర ప్రాంతాలకు చెందిన తమిళులు, కీసరలో జరిగే పోచమ్మ అంగడిలో పాల్గొని సాయంత్రం కీసరగుట్టకు చేరుకొని శివరాత్రి ఉపవాస దీక్షను చేపడతారు.

1300 మంది పోలీసులతో బందోబస్తు



మాట్లాడుతున్న డీసీపీ జానకి

కీసర: కీసరగుట్ట జాతర సందర్భంగా సుమారు 1300 మంది పోలీసులతో గట్టిబందోబస్తు నిర్వహిస్తామని మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ, రాచకొండ ట్రాఫిక్ డీసీపీ అభిషేక్ మహంతిలు అన్నారు. గురువారం కీసరగుట్టలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈసారి 900మంది లాఆండ్‌ఆర్డర్ పోలీసులతోపాటు, 400 మంది ట్రాఫిక్‌పోలీసులు బ్రహోత్సవాల్లో విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. గుట్టలో 110 సీసీ కెమెరాలను ఏర్పాటుచేశామన్నారు. కీసర కమాన్ వద్ద పార్కింగ్‌చేసుకునే యాత్రికులకోసం ఈసారి సుమారు 8 మిని బస్సులను అందుబాటులో ఉంచామన్నారు. కమాన్‌నుంచి కీసరగుట్ట ఆర్టీసీ డిపో వరకు యాత్రికులను ఉచితంగా చేరవేసేందుకు మినీబస్సులను వినియోగిస్తామన్నారు. సమావేశంలో సీఐ నఘువీర్‌రెడ్డి పాల్గొన్నారు.

జవహర్‌నగర్ రూపురేఖలు మారుస్తాం


కేసీఆర్, కేటీఆర్, మల్లారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న మేయర్ కావ్య తదితరులు

జవహర్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు రూ.25 కోట్లు మంజూరు చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం జవహర్‌నగర్‌లో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డిలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మంత్రి మల్లారెడ్డి సహకారంతో జవహర్‌నగర్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. దీంతో జవహర్‌నగర్ రూపురేఖలు మారుస్తామన్నారు.

రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్‌గా మహేందర్


సంఘం సభ్యులతో నూతన డైరెక్టర్ మహేందర్‌నాయక్

ఘట్‌కేసర్: రైతు సేవా సహకార సంఘం ఐదో వార్డు డైరెక్టర్‌గా ఘనాపూర్‌కు చెందిన వర్త్య మహేందర్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఇదే వార్డు డైరెక్టర్‌గా ఎన్నికైన నర్సింగ్‌నాయక్ రెండేళ్ల క్రితం గుండెపోటుతో మరణించాడు. ఖాళీగా అయిన డైరెక్టర్ స్థానంలో అవకాశం ఇవ్వాలని పలుమార్లు కోరగా కోఆపరేటివ్ జిల్లా అధికారి ఆదేశానుసారం సహకార సంఘం సంఘం కార్యాలయం సిబ్బంది, డైరెక్టర్లు ఆయనను డైరెక్టర్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ రాంరెడ్డి, వైస్ చైర్మన్ అనంత రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా ఆంజనేయులు

ఘట్‌కేసర్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా ఘట్‌కేసర్‌కు చెందిన ఆంజనేయులు ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గురువారం నియామక పత్రం అందజేశారు.

జేఎన్‌టీయూహెచ్ క్రికెట్ జట్టుకు ఎమ్మార్‌సీఈ విద్యార్థి


హన్మంతును అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎమ్మార్‌సీఈ కళాశాల విద్యార్థి హన్మంతు జేఎన్‌టీయూహెచ్ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. ఇటీవల నిర్వహించిన సెలక్షన్స్‌లో 200 మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో ఎమ్మార్‌సీఈ విద్యార్థికి చోటు దక్కింది. ఈ నెల 20న బెంగళూరులో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నీలో జేఎన్‌టీయూహెచ్ జట్టు తరపున పాల్గొననున్నాడు.

అన్నదాన కార్యక్రమాలు అభినందనీయం

కీసర: కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు వివిధ కులసంఘాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మంత్రి మల్లారెడ్డి అన్నారు. సోమవారం కీసరగుట్టలో మున్నూరుకాపు సంఘం, ఆర్యవైశ్య అన్నదానసత్రం, వంశరాజ్‌సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. జెడ్పీవైస్‌చైర్మన్ వెంకటేష్, ఎంపీపీ ఇందిరా పాల్గొన్నారు.



పేదలకు న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు వినతి


కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న విక్రంరెడ్డి, ప్రవీణ్‌రావు

ఘట్‌కేసర్: ఎదులాబాద్ గ్రామంలో నకిలీ రసీదులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు న్యాయం చేయాలని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అమోయ్ కుమార్‌కు గురువారం వినతి అందజేశారు. కార్యదర్శి ఉష నకిలీ రశీదులిచ్చి పేద ప్రజల దగ్గర వసూలు చేయడంతో ఇంటి పన్నులు, నల్లా పన్నులు, పేర్లు మార్పు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని ఆరోపించారు. గ్రామంలో జరిగిన అక్రమాలపై వి చారణ జరపాలని, కార్యదర్శిపై చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రావు, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై ఫిర్యాదు చేస్తే ఆరోపణలా?

ఘట్‌కేసర్: కొర్రెముల్‌లో నకిలీ ఎల్‌ఆర్ఎస్ పత్రాలతో నిర్మిస్తున్న కట్టడాలపై విచారణ జరపాలని కలెక్టర్‌కు వినతి అందజేస్తే, డబ్బు డిమాండ్ చేశారనడం సమంజసం కాదని కొర్రెముల్ పాలకవర్గ సభ్యులు అన్నారు. కొర్రెముల్ పంచాయతీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అక్రమాలపై విచారణ కోరితే కార్యదర్శి కూల్చివేసి మాపై నెట్టడం తగదన్నారు. జమాలుద్దీన్, లక్ష్మీరెడ్డి, చైతన్యనగర్‌లో నిర్మిస్తున్న కట్టడాల అనుమతి పేపర్లు అడిగితే ఎల్‌ఆర్ఎస్ పత్రాలు ఇచ్చారని, చిత్తశుద్ధి ఉంటే మేం డబ్బులు అడిగినట్లు రుజువు చూపాలని సవాలు విసిరారు. సక్రమమైతే నోట్‌ఫైల్‌పై కార్యదర్శి ఎందుకు సంతకం చేశారని ప్రశ్నించారు.

సప్తగిరి కాలనీలో తాగునీటి సమస్య

పోచారం: నారపల్లిలోని సప్తగిరి కాలనీవాసులు తాగునీటి సమస్యతో ఇబ్బందిపడుతున్నామని కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీరభద్రం ఆరోపించారు. జలమండలి ఇస్తున్న తాగునీరు వారానికో పదిరోజులకో ఒకసారి అరగంట మాత్రమే సరఫరా చేస్తే ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. నారపల్లిలోని చెరువులు వ్యర్థ జలాలతో కలుషితం కావడంతో బోరు నీరు వాడకానికి పనికి రావడం లేదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ఘట్‌కేసర్: కొర్రెముల్ సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, ఉప సర్పంచ్ రాజుముదిరాజ్ విన్నపం మేరకు గ్రామంలో క్రీడాప్రాంగణం అభివృద్ధికి రూ. 20 లక్షల ప్రభుత్వ నిధులు, వాలీబాల్, కబడ్డీ కిట్ కోసం మంత్రి మల్లారెడ్డి సొంత నిధులు రూ. 7.5 లక్షలు మంజూరు చేశారు. మాజీ ఉప సర్పంచ్ నాగార్జున, బీఆర్ఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శి రమేశ్, కొండల్‌రెడ్డి, హనుమాన్ యూత్ సభ్యులు, కొర్రెముల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ

పోచారం: పోచారంలోని శ్రీసర్వమంగళా సమేత స్ఫటిక లింగేశ్వర ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఆలయాల్లో అయ్యప్ప, కుమార స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకను వేదమంత్రాలతో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు బద్దం మమతా జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సమాచారం

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మేడ్చల్: మేడ్చల్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా శుక్రవారం పలు కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శశిధర్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ పట్టణంలోని కిందిబస్తీలోని మార్కెట్ ప్రాంతం, సంతోషిమాత గుడి రోడ్డు, చాకలిబస్తీ, కుమ్మరి బస్తీ, జ్యోతినగర్, బృందావన్ కాలనీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు.

డబీల్‌పూర్..

అత్వెల్లి సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల నరికివేత కారణంగా డబీల్‌పూర్ గ్రామంలో గురువారం విద్యుత్ సరఫరా ఉండదని రూరల్ ఏఈ పవన్‌చందు తెలిపారు. ఉదయం 10 నుండి సాయత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. అగ్రికల్చర్, ఇండస్ట్రియల్, డోమస్టిక్ అన్ని సర్వీసులకు సరఫరా ఉండదని ఏఈ చెప్పారు.

ప్రజా సమస్యలు గాలికొదిలేశారు


సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు

మేడ్చల్‌రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం, మేడ్చల్ ఎమ్మెల్యే ప్రజా సమస్యలు గాలికి వదిలి తమ ఆస్తులను పెంచుకోవడంలో బిజీగా మారారని బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి బాసురేగడి గ్రామంలో బీజేపీ ప్రజాగోస– బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్లు ప్రారంభించారు. వార్డు ప్రజలు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైన వారు కంటి అద్దాలను పొందాలని కోరారు. కౌన్సిలర్లు నర్సింహ్మాస్వామి యాదవ్, దేవ, సాయికుమార్ పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో..

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని కమిషనర్ రాములు, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్ ప్రారంభించారు. వార్డు ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవసరమైన వారు కంటి అంద్దాలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

బ్రహ్మోత్సవ వైభవం

కీసరలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం


ప్రత్యేక పూజలో మంత్రి మల్లారెడ్డి, ఆలయచైర్మెన్ రమేషశర్మ


నంది వాహనసేవద్వారా కీసరగుట్ట నుండి కీసరకు చేరుకుంటున్న స్వామివారు

కీసర: కీసరగుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. టీటీడీ వేదపాఠశాల అవధాని పుల్లేటికుర్తి గణపతి శర్మ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి చామకూర మల్లారెడ్డి, ఆలయ చైర్మెన్ తటాకం రమేష్‌శర్మతో కలిసి మహామండపంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేసారు. యాగశాల ప్రవేశం చేసి వేదపండితులు జ్యోతి ప్రతిష్టాపన చేశారు. బేరీపూజ, ధ్వజారోహణ కార్యక్రమాలను కనుల పండువగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం వేద ఎండితులు మంత్రి మల్లారెడ్డికి మహాప్రసాదాన్ని అందజేసారు. మొదటిరోజు పూజా కార్యక్రమాల్లో కీసర సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్, జెడ్పీ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్, ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోచమ్మ అంగడి : మహాశివరాత్రి బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం కీసరలో పోచమ్మ అంగడి జరుగనున్నది. శివరాత్రి తొలిపూజకు హాజరయ్యే అమ్ముగూడ, యాప్రాల్ తదితర ప్రాంతాలకు చెందిన తమిళులు, కీసరలో జరిగే పోచమ్మ అంగడిలో పాల్గొని సాయంత్రం కీసరగుట్టకు చేరుకొని శివరాత్రి ఉపవాస దీక్షను చేపడతారు.

1300 మంది పోలీసులతో బందోబస్తు



మాట్లాడుతున్న డీసీపీ జానకి

కీసర: కీసరగుట్ట జాతర సందర్భంగా సుమారు 1300 మంది పోలీసులతో గట్టిబందోబస్తు నిర్వహిస్తామని మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ, రాచకొండ ట్రాఫిక్ డీసీపీ అభిషేక్ మహంతిలు అన్నారు. గురువారం కీసరగుట్టలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈసారి 900మంది లాఅండ్‌ఆర్డర్ పోలీసులతోపాటు, 400 మంది ట్రాఫిక్‌పోలీసులు బ్రహోత్సవాల్లో విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. గుట్టలో 110 సీసీ కెమెరాలను ఏర్పాటుచేశామన్నారు. కీసర కమాన్ వద్ద పార్కింగ్‌చేసుకునే యాత్రికులకోసం ఈసారి సుమారు 8 మిని బస్సులను అందుబాటులో ఉంచామన్నారు. కమాన్‌నుంచి కీసరగుట్ట ఆర్టీసీ డిపో వరకు యాత్రికులను ఉచితంగా చేరవేసేందుకు మినీబస్సులను వినియోగిస్తామన్నారు. సమావేశంలో సీఐ నఘువీర్‌రెడ్డి పాల్గొన్నారు.

జవహర్‌నగర్ రూపురేఖలు మారుస్తాం


కేసీఆర్, కేటీఆర్, మల్లారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న మేయర్ కావ్య తదితరులు

జవహర్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు రూ.25 కోట్లు మంజూరు చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం జవహర్‌నగర్‌లో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డిలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మంత్రి మల్లారెడ్డి సహకారంతో జవహర్‌నగర్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. దీంతో జవహర్‌నగర్ రూపురేఖలు మారుస్తామన్నారు.

రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్‌గా మహేందర్


సంఘం సభ్యులతో నూతన డైరెక్టర్ మహేందర్‌నాయక్

ఘట్‌కేసర్: రైతు సేవా సహకార సంఘం ఐదో వార్డు డైరెక్టర్‌గా ఘనాపూర్‌కు చెందిన వర్త్య మహేందర్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఇదే వార్డు డైరెక్టర్‌గా ఎన్నికైన నర్సింగ్‌నాయక్ రెండేళ్ల క్రితం గుండెపోటుతో మరణించాడు. ఖాళీగా అయిన డైరెక్టర్ స్థానంలో అవకాశం ఇవ్వాలని పలుమార్లు కోరగా కోఆపరేటివ్ జిల్లా అధికారి ఆదేశానుసారం సహకార సంఘం సంఘం కార్యాలయం సిబ్బంది, డైరెక్టర్లు ఆయనను డైరెక్టర్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ రాంరెడ్డి, వైస్ చైర్మన్ అనంత రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా ఆంజనేయులు

ఘట్‌కేసర్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా ఘట్‌కేసర్‌కు చెందిన ఆంజనేయులు ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గురువారం నియామక పత్రం అందజేశారు.

జేఎన్‌టీయూహెచ్ క్రికెట్ జట్టుకు ఎమ్మార్‌సీఈ విద్యార్థి


హన్మంతును అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎమ్మార్‌సీఈ కళాశాల విద్యార్థి హన్మంతు జేఎన్‌టీయూహెచ్ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. ఇటీవల నిర్వహించిన సెలక్షన్స్‌లో 200 మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో ఎమ్మార్‌సీఈ విద్యార్థికి చోటు దక్కింది. ఈ నెల 20న బెంగళూరులో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నీలో జేఎన్‌టీయూహెచ్ జట్టు తరపున పాల్గొననున్నాడు.

అన్నదాన కార్యక్రమాలు అభినందనీయం

కీసర: కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు వివిధ కులసంఘాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మంత్రి మల్లారెడ్డి అన్నారు. సోమవారం కీసరగుట్టలో మున్నూరుకాపు సంఘం, ఆర్యవైశ్య అన్నదానసత్రం, వంశరాజ్‌సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. జెడ్పీవైస్‌చైర్మెన్ వెంకటేష్, ఎంపీపీ ఇందిరా పాల్గొన్నారు.



అక్రమాలపై ఫిర్యాదు చేస్తే ఆరోపణలా?

ఘట్‌కేసర్: కొర్రెముల్‌లో నకిలీ ఎల్ఆర్ఎస్ పత్రాలతో నిర్మిస్తున్న కట్టడాలపై విచారణ జరపాలని కలెక్టర్‌కు వినతి అందజేస్తే, డబ్బు డిమాండ్ చేశారనడం సమంజసం కాదని కొర్రెముల్ పాలకవర్గ సభ్యులు అన్నారు. కొర్రెముల్ పంచాయతీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అక్రమాలపై విచారణ కోరితే కార్యదర్శి కూల్చివేసి మాపై నెట్టడం తగదన్నారు. జమాలుద్దీన్, లక్ష్మీరెడ్డి, చైతన్యనగర్‌లో నిర్మిస్తున్న కట్టడాల అనుమతి పేపర్లు అడిగితే ఎల్ఆర్ఎస్ పత్రాలు ఇచ్చారని, చిత్తశుద్ధి ఉంటే మేం డబ్బులు అడిగినట్లు రుజువు చూపాలని సవాలు విసిరారు. సక్రమమైతే నోట్‌ఫైల్‌పై కార్యదర్శి ఎందుకు సంతకం చేశారని ప్రశ్నించారు.

సప్తగిరి కాలనీలో తాగునీటి సమస్య

పోచారం: నారపల్లిలోని సప్తగిరి కాలనీవాసులు తాగునీటి సమస్యతో ఇబ్బందిపడుతున్నామని కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీరభద్రం ఆరోపించారు. జలమండలి ఇస్తున్న తాగునీరు వారానికో పదిరోజులకో ఒకసారి అరగంట మాత్రమే సరఫరా చేస్తే ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. నారపల్లిలోని చెరువులు వ్యర్థ జలాలతో కలుషితం కావడంతో బోరు నీరు వాడకానికి పనికి రావడం లేదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ఘట్‌కేసర్: కొర్రెముల్ సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, ఉప సర్పంచ్ రాజుముదిరాజ్ విన్నపం మేరకు గ్రామంలో క్రీడాప్రాంగణం అభివృద్ధికి రూ. 20 లక్షల ప్రభుత్వ నిధులు, వాలీబాల్, కబడ్డీ కిట్ కోసం మంత్రి మల్లారెడ్డి సొంత నిధులు రూ. 7.5 లక్షలు మంజూరు చేశారు. మాజీ ఉప సర్పంచ్ నాగార్జున, బీఆర్ఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శి రమేశ్, కొండల్‌రెడ్డి, హనుమాన్ యూత్ సభ్యులు, కొర్రెముల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ

పోచారం: పోచారంలోని శ్రీసర్వమంగళా సమేత స్ఫటిక లింగేశ్వర ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఆలయాల్లో అయ్యప్ప, కుమార స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకను వేదమంత్రాలతో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు బద్ధం మమతా జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు వినతి


కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న విక్రంరెడ్డి, ప్రవీణ్‌రావు

ఘట్‌కేసర్: ఎదులాబాద్ గ్రామంలో నకిలీ రసీదులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు న్యాయం చేయాలని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అమోయ్ కుమార్‌కు గురువారం వినతి అందజేశారు. కార్యదర్శి ఉష నకిలీ రశీదులిచ్చి పేద ప్రజల దగ్గర వసూలు చేయడంతో ఇంటి పన్నులు, నల్లా పన్నులు, పేర్లు మార్పు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని ఆరోపించారు. గ్రామంలో జరిగిన అక్రమాలపై వి చారణ జరపాలని, కార్యదర్శిపై చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రావు, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.